ఆర్.సి.నెం. 575/బి6/2018,
తేది : 14-08-2018.

జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయము,
ఏలూరు, ప.గో. జిల్లా.

## పత్రికా ప్రచురణార్థము

ఎస్.సి.ఇ.ఆర్.టి., అమరావతి, ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశానుసారము 8 నుండి 10వ తరగతి వరకు చదివే విద్యార్థినీ, విద్యార్థులకు సైన్స్ సెమినార్ ది.18-08-2018న ప్రతి డివిజన్ స్థాయిలో ఆయా ఉప విద్యాశాఖాధికారి వారి ఆధ్వర్యంలో నిర్వహించి ప్రథమ, ద్వితీయ స్థానములలో ఎంపిక కాబడిన విద్యార్థులను ది.21-08-2018న ఉదయం గం.11-00లకు ఏలూరులోని జి.యం.సి. బాలయోగి సైన్స్ పార్కు నందు జరుగు జిల్లా స్థాయి సైన్స్ సెమినార్‌కు పంపవలసినదిగా తెలియజేయడమైనది.

అంశము : **"పారిశ్రామిక విప్లవము 4.0 : మనం సిద్ధంగా ఉన్నామా?"**

**Industrial Revolution (IR) 4.0 : Are we prepared?**

భాష : **విద్యార్థి ఇంగ్లీషు, హిందీ లేదా ప్రాంతీయ భాషను ఎంచుకోవచ్చును.**

సెమినార్‌కు ఒక్కో విద్యార్థికి కేటాయించు సమయము 6 నిమిషములు. దీన్ని అనుసరించి న్యాయ నిర్ణేతలు అడుగు 3 ప్రశ్నలకు సమాధానములు కొరకు 2 ని॥లు సమయము కేటాయించబడుతుంది. సెమినార్‌కు ముందు ప్రతీ విద్యార్థి 10 మార్కులకు వ్రాత పరీక్ష రాయవలసి ఉంటుంది. సెమినార్‌లో మొత్తం 100 మార్కులకు గాను సాంకేతిక నైపుణ్యతకు 40 మార్కులు, భాషా నైపుణ్యతకు 25 మార్కులు, వ్రాత పరీక్షకు 10 మార్కులు, ప్రశ్నావళికి 10 మార్కులు, విజువల్స్‌కు 15 మార్కులు కేటాయించబడతాయి.

ఒక్కొక్క విద్యార్థి 5 విజువల్స్ సెమినార్‌కు వాడుకొనవచ్చు. చార్ట్స్ లేదా పోస్టర్స్ 850 మి.మీ. × 600 మి.మీ. మాత్రమే ఉండి వాటిని ఒక క్యాలెండర్‌లా తయారు చేయాలి. స్లైడ్స్ అయిన యెడల 35 మి.మీ. మాత్రమే ఉండాలిఆ. కంప్యూటర్ స్లైడ్స్ అయిన మైక్రోసాఫ్ట్ 2007 లేదా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌లో ఉండాలి. యానిమేషన్స్ మరియు 3డి ఫిల్మ్స్ వాడరాదు. జిల్లా స్థాయి సెమినార్‌లో ప్రథమ మరియు ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ నెల 29న జి.యమ్.సి. బాలయోగి సైన్స్ పార్కు నందు జరుగబోవు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాబడుదురని తెలియజేయడమైనది.

కు
అన్ని దినపత్రికలకు

జిల్లా విద్యాశాఖాధికారి,
పశ్చిమగోదావరి జిల్లా,
ఏలూరు.